teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 321 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 9 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## టీజీ ఈసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

డిప్లొమా, బీఎస్సీ అభ్యర్థులకు నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వెల్లడి

ఏప్రిల్ 19 వరకు దరఖాస్తులకు అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 8 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఈసెట్) 2025 నోటిఫికేషన్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ) తాజాగా విడుదల చేసింది. ఈసెట్‌లో వచ్చిన ర్యాంకు ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా,

మిగతా 2 లో



రాగల మూడురోజుల పాటు

## రాష్ట్రంలో వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

02



# రాష్ట్రంలో 604 కొత్త మద్యం బ్రాండ్లు

## దరఖాస్తులు ఆహ్వానించిన అబ్కారీ శాఖ

ఇందులో 331 రకాల కొత్త ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు

కాగా 273 రకాల ఫారిన్ లిక్కర్ బ్రాండ్లు

అమ్మకాల అనుమతికి 92 సరఫరా కంపెనీలు దరఖాస్తు

ఈ మేరకు వివరాలు స్పష్టం చేసిన అబ్కారీ శాఖ



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు అబ్కారీ శాఖ స్పష్టం చేసింది. ఇందులో 331 రకాల కొత్త ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, 273 రకాల ఫారిన్ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, 45 పాత కంపెనీల నుంచి 386 రకాల మద్యం

మిగతా 2 లో

నిరూపిస్తే పల్లా, రాజయ్యల ఇంట్లో

## గులాంగిరి చేస్తా




గుంట భూమినైనా కబ్జా చేసినట్లు నిరూపించాలి

నిరూపించకపోతే నా ఇంట్లో గులాంగిరి చెయ్యాలి

సవాల్ ను స్వీకరించాలని కడియం శ్రీహరి డిమాండ్

కావాలనే తన క్యారెక్టర్ దెబ్బతీయడానికి ఒక ఎమ్మెల్యే, మరో మాజీ ఎమ్మెల్యే కలిసి అభూత కల్పనలు సృష్టిస్తున్నారని విమర్శించారు స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. తాను అవినీతికి, కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఆ ఇద్దరికీ చీము నెత్తురు ఉంటే తన సవాల్ ను స్వీకరించాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు.

హనుమకొండ, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్):దేవునూర్ గుట్టల వ్యవహారంపై హన్మకొండ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడియం శ్రీహరి మీడియా సమావేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పై

మిగతా 2 లో



హామీల అమలుపై

## చర్చకు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్

మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ ఈటల ఆగ్రహం

02

ఇంజినీరింగ్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

## పోస్టుకు ప్రత్యేక పరీక్ష

నియామక ప్రక్రియకు జీవోను విడుదల చేసిన సర్కార్

పరీక్షకు వెయిటేజీ 10 నుంచి 20 మార్కులే

80 మార్కులు నాన్ ఇంజినీరింగ్ తరహాలోనే



02

3 వేల బస్సుల కోసం ఆర్టీసీకి

## బీఆర్ఎస్ దరఖాస్తు

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కోసం ఏర్పాట్లు ముమ్మరం

ఇప్పటికే ఉమ్మడి జిల్లాలలో కీలక నేతలతో భేటీలు

గ్రామాలవారీగా వాహనాల సమకూరర్పు

వేగవంతమైన జన సమీకరణ ప్రయత్నాలు

ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి

మిగతా 2 లో



పత్తి కొనుగోళ్లలో దేశంలోనే

## తెలంగాణ నెం. వన్

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెల్లడి

అత్యధికంగా తెలంగాణ 40 లక్షల బేళ్ల సేకరణ నమోదు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఈ ఏడాది పత్తి కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ నెం.1 స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత పత్తి సీజన్ (2024-25)కు సంబంధించి మార్చి 31, 2025 వరకు జరిగిన కొనుగోళ్లలో తెలంగాణ అత్యధికంగా 40 లక్షల బేళ్ల సేకరణను నమోదు చేసిందని మంగళవారం టెక్స్‌టైల్స్ శాఖ తెలిపింది. ఆ తర్వాత 30 లక్షల బేళ్లతో మహారాష్ట్ర, 14 లక్షల బేళ్లతో

మిగతా 2 లో

సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్

## జాన్ జబ్బలు

అక్రమాల కేసుల్లో కాపాడుతున్నది ప్రభుత్వమే

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్

మిగతా 2 లో



ఏఐ అంటే అనుముల

## ఇంటెలిజెన్స్ అని ఆరోపనలు

అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## కర్రెగుట్టపై బాంబులు పెట్టాం

శికార్ పేరుతో గుట్టపై ప్రాణాలు పోగొట్టుకోవద్దు

మావోయిస్టు కమిటీ శాంత పేరుతో లేఖ విడుదల

ములుగు, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): కర్రె గుట్ట వద్దకు ప్రజలు ఎవరూ రావద్దని వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ శాంత పేరుతో మంగళవారం మావోయిస్టులు లేఖని విడుదల చేశారు. ఈ లేఖలో ఆపరేషన్ కగార్ దాడి నుండి రక్షణ



02

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను

## ఆధునీకరిస్తున్నాం

కేవలం 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ

22 కార్యాలయాల్లో ఈ నెల 10 నుంచి స్లాట్ బుకింగ్ విధానం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



02



పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కోలుకోవాలి

ఆకాంక్షించిన తెలంగాణ మంత్రి కొండా సురేఖ

.. వివరాలు 2లో

# రాష్ట్రంలో 604 కొత్త మద్యం బ్రాండ్లు



మొదటి పేజీ తరువాయి

బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చాయి. ఈ కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకుంది. ఈ మద్యం బ్రాండ్ల కోసం టీజీబీసీఎల్ (తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్) దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఫిబ్రవరి 23వ తేదీన నోటీఫికేషన్ జారీ చేసింది.

బార్స్ అసోసియేషన్ వర్సెస్ తెలంగాణ వైన్స్ డీలర్స్ మరొకవైపు వైన్స్‌లపై బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై వైన్స్ డీలర్స్ అసోసియేషన్ ఘాటుగా స్పందించింది. మద్యంపై ప్రభుత్వ ఆదాయంలో వైన్స్‌వాటా 85 శాతం కాగా, బార్ల నుంచి ప్రభుత్వానికి 15 శాతం వాటానే వస్తోందని ఆరోపించింది. అయినా బార్లకు ఉన్న వెసులుబాటు వైన్ షాపులకు లేవని, బార్లు రాత్రి 12 గంటల వరకూ నడుస్తున్నాయని కౌంటరిచ్చింది. వైన్స్‌లు మాత్రం రాత్రి 10 గంటలకే మూసివేయాలని బార్స్ అసోసియేషన్ అనడం తగదని వైన్స్ డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది.



## రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర- వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర- ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని ఆరోపనలు



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని ఆరోపించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో కాదు అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి ప్రమాదం ఉందని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు వెబ్ సైట్‌లో పెట్టాము. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఆ ధైర్యం లేదని అడిగారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని అన్నారు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి చేయాలి. కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంతో మేము కూడా కలిసి వస్తాం. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షలు కూర్చుందామని కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారు కానీ చివరికి ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో మాటల్లో మాట్లాడాలని చెప్పారు. ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాట చేస్తామని కీలక ప్రకటన చేశారు.

## టీజీ ఈసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి

బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2025-2026 విద్యా సంవత్సరం బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో నేరుగా రెండో ఏడాదిలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ ఏడాది కూడా ఈసెట్ పరీక్షను హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. అసక్తి కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 19వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు తప్పనిసరిగా పాలిటెక్నిక్ డిప్లొమా లేదా బీఎస్సీ (మ్యాథమేటిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.900, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులు రూ.500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజి ఈసెట్) 2025 మే 12వ తేదీన నిర్వహిస్తారు.

## హామీల అమలుపై చర్చకు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్



హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తి చేయలేదని దమ్ముంటే హామీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. అబిడ్స్, ఎల్బీనగర్ ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన వినాశనం వలన కేసీఆర్ పతనానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పతనానికి 9 నెలలే పట్టిందని తెలిపారు. ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించారని గొప్పలు చెప్పుకుంటున్నారని, నిజానికి ప్రజలు కేసీఆర్‌ను ఓడించారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మరో అవకాశం వచ్చే పరిస్థితి లేదని, కాంగ్రెస్‌కు అసలు దేశంలోనే చోటు లేదని వెల్లడించారు. తదుపరి ఎలెక్షన్స్ లో బీజేపీ అధికారంలోకి రాకుండా ఎవరూ అడ్డుకోలేరని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## 3 వేల బస్సుల కోసం ఆర్టీసీకి బీఆర్ఎస్ దరఖాస్తు

మొదటి పేజీ తరువాయి



జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాలవారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు. ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. 'స్వరాష్ట్రాన్ని సాధించాం సగర్వంగా నిలబెట్టాం'నినాదంతో 'ఛలో వరంగల్'పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు. నేడు

'గ్రేటర్'నేతలతో సమావేశం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరగనుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.




## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నాం




హైదరాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామన్నారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి వస్తుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం(%=.ా%), మేడ్చల్ (%=.ా%), మహబూబ్ నగర్ (%=.ా%), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ కార్యాలయాల్లో ప్రారంభిస్తున్నామన్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకే రోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వల్ల జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించినట్లు చెప్పారు. ప్రజలు నేరుగా %తీవస్త్రఅర్‌తీఖ్‌అశీళ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ% వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చున్నారు. స్లాట్ బుక్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

### అదనపు సిబ్బంది నియామకం

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు.



దీంతో కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పని భారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేస్తామన్నారు.

### సొంతంగా డాక్యుమెంట్లు

రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశ పెట్టామని మంత్రి ప్రకటించారు. మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందన్నారు. ఇది కూడా ఐచ్ఛికమేనన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు, సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వల్ల దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వల్ల ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈ నెల చివరిలోగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

### డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని మంత్రి తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదే విధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

## నిరూపిస్తే పల్లా, రాజయ్యల ఇంట్లో గులాంగీరీ చేస్తా

మొదటి పేజీ తరువాయి

విరుచుకుపడ్డారు. నేను, నా కుటుంబ ఆక్రమిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ ఆ భూములను కాపాడడానికి ప్రయత్నం చేస్తుంటే కబ్జా అనడం సిగ్గుచేటని కడియం ఆరోపించారు ఆధారాలు ఉంటే ప్రజలు ముందు పెట్టాలని తప్పు ప్రచారం చేసే పత్రికలకు, చానెల్స్ కు, వ్యక్తులకు ఆధారాలు ఉంటే బయట పెట్టలని డిమాండ్ చేసారు. నిజమని నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి జీనామా చేస్తా. లేదంటే న్యాయపరంగా వెళ్లాడనికి వెనకడను అని హెచ్చరించారు. 30 ఏళ్ల రాజకీయాలలో ఒక గంట కబ్జా చెయ్యలేదని, ఆధారాలు నిరూపిస్తే పల్లా, తాటికొండ రాజయ్యల ఇంట్లో గులాంగీరీగా పనిచేస్తా అని కడియం అన్నారు. ఆధారాలు నిరూపించకపోతే నా ఇంట్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ రాజయ్య గులాంగిరి చెయ్యాలని డిమాండ్ చేశారు

## ఇంజినీరింగ్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్ట్ కు ప్రత్యేక పరీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 8 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో ఇంజినీరింగ్, ఇతర సాంకేతిక విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన నియామక ప్రక్రియకు సంబంధించిన జీవోను సర్కార్ తాజాగా విడుదల చేసింది. ఇందులో ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ప్రత్యేక రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఆ పరీక్షకు 10 నుంచి 20 మార్కుల వెయిటేజీ మాత్రమే ఉంటుంది. మిగిలిన 80 మార్కులు నాన్ ఇంజినీరింగ్ తరహాలోనే విద్యార్హతలు, పరిశోధన పత్రాలు, బోధన నైపుణ్యం లాంటి వాటికి కేటాయిస్తారు. పెద్ద మొత్తంలో వచ్చే దరఖాస్తుల వడపోతకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని వర్సిటీల వీసీలంతా భావించారు. కొన్ని రాష్ట్రాల్లో రాత పరీక్ష నిర్వహిస్తే న్యాయపరమైన సమస్యలు వచ్చాయని ఉన్నత స్థాయి కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. దీంతో నాన్ ఇంజినీరింగ్ విభాగాల్లో ఖాళీల భర్తీకి రాత పరీక్ష జరపరాదని సిఫారసు చేసింది. ఇంజినీరింగ్‌కు మాత్రం రాత పరీక్ష తప్పనిసరని సూచించింది. కమిటీ సిఫారసులను అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆ మేరకు జీఓ జారీ చేసింది.

### ఆ విభాగాలకు రాత పరీక్ష ఎందుకంటే?

ఆర్ట్స్, సైన్స్ విభాగాలకు సంబంధించి జాతీయ స్థాయిలో జాతీయ అర్హత పరీక్ష (నెట్), రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర అర్హత పరీక్ష (సెట్) నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్ సబ్జెక్టులకు మాత్రం ఏ పరీక్షలు లేవు. పైగా ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి పీహెచ్‌డీ తప్పనిసరి. ఇంజినీరింగ్‌కు మాత్రం ఎలాంటి నిబంధనలు లేవు. కేవలం ఎంటెక్ ఉంటే అన్నింటికీ అర్హులుగా భావించేవారు. అందుకే ఇంజినీరింగ్‌కు అర్హత పరీక్షగా రాత పరీక్షను జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) తరహాలోనే 100 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థి పొందిన మార్కుల ఆధారంగా పీహెచ్‌డీ పూర్తిచేసిన వారికి 10 మార్కుల వెయిటేజీ, పీహెచ్‌డీ లేకుంటే 20 మార్కుల వెయిటేజీని నిర్ధారించి ప్రొఫెసర్ పోస్టులకు ఎంపిక చేస్తారు.

ఈ పరీక్షను రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహిస్తుంది. జేఎన్‌టీయూహెచ్, ఆర్కిటెక్చర్ వర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ)తోపాటు బాసరలోని ఆర్‌జీయూకేటీ, ఓయూ, మహాత్మాగాంధీ వర్సిటీ, కాకతీయలలో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించనున్నారు. తాజాగా 11 వర్సిటీలలో మొత్తం మంజూరు పోస్టులు 2,878గా ఉన్నట్లు విద్యాశాఖ స్పష్టం చేసింది. అందులో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1572 ఉన్నాయి. వీటిల్లో 1114 ఖాళీగా ఉన్నాయి. వాటిల్లో కనీసం 50 శాతం భర్తీ చేయనున్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియామక ప్రక్రియ విధానాన్ని ఖరారు చేసి మార్గదర్శకాలను జారీ చేసింది.

## కర్రెగుట్టపై బాంబులు పెట్టాం

మొదటి పేజీ తరువాయి

పొందడం కోసం కర్రెగుట్ట పై బాంబులు పెట్టాం అని, వేట కోసం కర్రె గుట్ట వద్దకు ప్రజలు ఎవరూ రావద్దంటూ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు. షికార్ పేరుతో కర్రె గుట్ట పైకి వచ్చి ప్రాణాలు పోగొట్టుకోవద్దని, మావోయిస్టుల రక్షణ కోసం అమర్చిన బాంబులు తొక్కి చనిపోతున్నారు. మరి కొంత మంది గాయపడుతున్నారు అని లేఖలో పేర్కొన్నారు. ప్రజలారా మీకు పోలీసులు డబ్బులు ఇస్తూ, మాయ మాటలు చెప్పి ఇన్ ఫార్మర్ గా మార్చుకుంటున్నారు అని, పోలీసులు మాయ మాటలు చెప్పి నమ్మిస్తారని పేర్కొన్నారు. వారి వలలో పడి కర్రె గుట్ట పైకి ప్రజలు ఎవరు రావద్దు అంటూ విజ్ఞప్తి చేస్తున్నామని వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ పేరుతో లేఖ విడుదల చేశారు.

## పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కోలుకోవాలి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె పోస్టు పెట్టారు. పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదానికి గురవడం ఆందోళనకరం. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులను కోరుతున్నా అని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లోని స్కూల్‌లో చదువుతున్నాడు. మంగళవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు.

## పత్తి కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ నెం. వన్

మొదటి పేజీ తరువాయి

గుజరాత్ ఉన్నాయని తెలిపింది. గణనీయమైన సేకరణ సాధించిన ఇతర రాష్ట్రాల్లో కర్ణాటక (5 లక్షల బేళ్లు), మధ్యప్రదేశ్ (4 లక్షల బేళ్లు), ఆంధ్రప్రదేశ్ (4 లక్షల బేళ్లు), ఒడిశా (2 లక్షల బేళ్లు). హర్యానా, రాజస్థాన్ మరియు పంజాబ్‌లలో 1.15 లక్షల బేళ్ల సేకరణ జరిగినట్లు తెలిపింది. మొత్తం పత్తి ఉత్పత్తి చేసే అన్ని రాష్ట్రాలలో సుమారు 21 లక్షల మంది పత్తి రైతులకు రూ.37,450 కోట్లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సీసీఐ ద్వారా దేశవ్యాప్తంగా 508 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎంఎస్పీ కింద 100 లక్షల బేళ్లకు సమానమైన 525 లక్షల క్వింటాళ్ల విత్తన పత్తిని విజయవంతంగా సేకరించినట్లు పేర్కొంది.

## సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ జాన్ జబ్బలు

మొదటి పేజీ తరువాయి

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్) జాన్ జబ్బలు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.

వాస్తవానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కూడా కేటీఆరే అని ఆరోపించారు. హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన నరేంద్ర మోడీ పాలన అని ధీమా వ్యక్తం చేశారు. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలని బండి సంజయ్ సవాల్ చేశారు.

# ప్రసవానికి వెళితే శిశువుని కోసి చేతిలో పెట్టారు





ఆత్మకూరు ఏప్రిల్ 08 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా, అమరచింత మండలంలో దారుణ ఘటన చోటుచేసుకుంది.ప్రసూతి కోసం హాస్పిటల్ కి వెళితే పసికందు తల, మొండెం వేరు చేసి ప్రసవం చేశారు. వైద్యులు.వివరాల్లోకి వెళితే మండలంలో చంద్ర గట్టు గ్రామానికి చెందిన గర్భిణీ అనితకు సోమవారం రాత్రి ప్రసవ నొప్పులు రావడం తో అమరచింత పీ హెచ్ సీ లో అడ్మిట్ అయ్యింది.అక్కడ డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ మహిళకు డెలివరీ చేసేందుకు ప్రయత్నించే క్రమంలో, పసిబిడ్డ నడుము భాగం బయటకు రావడంతో ప్రసవం క్రిటికల్ ఉందని తెలిసి,అనితను ప్రసవం కోసం ఆత్మకూర్ సీహెచ్ సీ కు రెఫర్ చేశారు. సీహెచ్ సీ వైద్యులు ఇక్కడ కూడా ప్రసవం కష్టతరమేనని, జిల్లా హాస్పటల్ కు రెఫర్ చేసినట్లు తెలిసింది.అప్పటికే పసికందు తల్లి గర్భంలో నుంచి మొండెం వరకు బయటకు వచ్చినట్లు అనిత భర్త రామాంజనేయులు తెలిపారు.దింతో చేసేదేమిలేక అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆత్మకూర్ శ్రీ సాయి నర్సింగ్ హోమ్ కు అంబులెన్స్ లో తీసుకువచ్చి ప్రసవం కోసం అనితను భర్త అడ్మిట్ చేశాడు.సాయి నర్సింగ్ హోమ్ లో డబ్బులు కట్టేవారకు ప్రసూతి చేయకుండా గంట పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించారు హాస్పటల్ యాజమాన్యం. అనంతరం వైద్యులు మొండెం వరకు శిశువు బయట ఉన్నప్పటికీ తలను తీసేందుకు పసికందు గొంతు కోసి తల మొండెం వేరు చేసి ప్రసవం చేశారు.వైద్య విధానంలో ఎంతో అధునాతన సర్జరీలు ఉన్నపటికీ ఇంత దారుణంగా తల్లిగర్భంలో నుంచి శిశువు తల మొండెం ను వేరు చేసి, ప్రసవం చేయడం,అందరిని ఆందోళనకు గురిచేసింది.తల మొండెం వేరుగా ఉన్న శిశువు దృశాలను సోషల్ మీడియాలో చూసిన ప్రతి ఒక్కరిని కలచివేస్తున్నాయి.దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి,ఇంతటి నిర్లక్ష్యప్రసవానికి బాధ్యులేవరో చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**డి ఎం హెచ్ ఓ వివరణ:-** శిశువు మృతికి కారణమైన నర్సింగ్ హోమ్ను మంగళవారం సందర్శించాం ఇందుకు సంబంధించిన వివరాలు తీసుకోవడంతో పాటు సిసి ఫుటేజ్ లను కూడా సేకరించాం పూర్తి విచారణ జరిపి పొరపాటు జరిగినట్లు తేలితే హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం.

-శ్రీనివాసులు డిఎంహెచ్వో వనపర్తి జిల్లా

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన రాచాల





దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్08(తీన్మార్ న్యూస్) : వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గూడూషా అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని,ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు.గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాచాలను శాలువా, పూలమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా,రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు,మండల కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ,ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,చెలిమిల్ల రామన్ గౌడ్, శేఖర్,గ్రామస్తులు బాలేమియా,కుర్మయ్య,ఖాజా, మొగులయ్య, మురళి, మహేష్, పెంటన్న,శివ,బాలరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో టీజీ ఐ పాస్ పై సమావేశం



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 18 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో (TG-iPASS/ DIPC) జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలో టీజీ ఐపాస్ క్రింద ద్వారా వివిధ శాఖలకు సంబంధించి పరిశ్రమలు నెలకొల్పుటకు ఇప్పటివరకు 1365 యూనిట్ల మంజూరుకు ప్రతిపాదనలు చేరుకోగా, 1076 దరకాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, 180 ప్రతిపాదనలు అసంపూర్తిగా ఉన్నందున వివిధ కారణాల వల్ల తిరస్కరిస్తూ నిబంధనల ప్రకారం పూర్తి సమాచారంతో తిరిగి సమర్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా వివిధ శాఖల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి మంజూరుకు అనుమతులు ఇచ్చే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేయాల్సిందిగా ఆదేశించడం అయినది. ఈ కమిటీ సమావేశం లోజిఎం ఇండస్ట్రియల్ అధికారి రమేష్ లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలం కార్మికులకు కన్నీరు పెట్టించిన ఘనత కేసీఆర్‌దే

**అదే బాటలో రేవంత్ సర్కార్.**

**పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు.**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.**



దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్08(తీన్మార్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జర్నలిస్టులకు కన్నీరు పెట్టించిన ఘనత గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారంనాడు మహబూబ్ నగర్ లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ పత్రికలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు.వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం,ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని,ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని,త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం,మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు.జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు.రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని,గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని,హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహ ,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మొయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఫీక్ ,జిల్లా కార్యనిర్వాహక కమిటి సభ్యులు సుకుమార్ ,రామకృష్ణ ,నరసింహ ఆరగిద్ద అనీల్ కుమార్ ,దాస్ ,దిలీప్,మల్లికార్జున్ గౌడ్,కృష్ణ యాదవ్,విజయ్ కుమార్. కె ,కృష్ణ కె. ఓం ప్రకాష్,జగదీష్ ,ఇలియాస్,ఎస్ ఆనంద్ బాబు,కామరాజు ,కుమార్. డీ.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**ఉపాధిహామీ తెచ్చింది కాంగ్రెస్**

**సబ్బండ వర్గాలకు చేయూత**

**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే**

**బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**గునిగంటి కమలాకర్**



చిన్నగూడూరు, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): సుస్థిర పాలన కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు చిన్న గూడూరు మండల లోని గుండంరాజుపల్లి, పగుడుపల్లి గ్రామలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారాబోయిన వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సమ్మిధాన్ ఊరురా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా రావుల రాంరెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం తీరు ను నిరసిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గునిగంటి కమలాకర్ ముఖ్య అతిధులు హాజరయ్యారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ పేదల పక్షాన మొదటి నుంచి నిలబడిన ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య తరువాత గ్రామాల్లో విద్యుత్ సరఫరా, వ్యవసాయ అధునాతన పద్ధతులను తీసుకువచ్చిందని అన్నారు. జీవవ్ ధారా గ్రామీణ ప్రాంతాల్లో తిసుకువచ్చి తాగునీటి దాహది తీర్చిందని పలికారు. జోహవర్ రోజ్ గార్ పథకం ద్వారా నాటి కాంగ్రెస్ పాలనలో పంచాయతీ లకు నిదులను సమకూర్చి దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరిచిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పంచాయతీ లను బలోపేతం చేయడానికి అనేక పంచశీల ప్రణాళికలు రూపొందించి అమలు పరిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కమలాకర్ వ్యాఖ్యానించారు. నేడు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి సబ్బండ వర్గాల ధ్యేయమే రాష్ట్ర అభివృద్ధి అని ఆ విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని కొనియాడారు.

**ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి చేరుతూ**

ఇందిరమ్మ రాజ్యంలో అణగారిన వర్గాలకు, బడుగులకు, నిమ్న వర్గాలకు అభివృద్ధి చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కమలాకర్ అన్నారు. నూతన టెక్నాలజీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఈ దేశంలో ప్రారంభిస్తే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ఐటి కంపెనీలు తీసుకుని వస్తున్నారని తెలిపారు.

**గత ప్రభుత్వం నిధులు నిలువ దోపిడీ**

గత టీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, వివిధ ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర నిదులను నిలువు దోపిడి చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.కుటిల రాజకీయాలు చేస్తు, కుటుంబ పాలన సాగిస్తు పదేళ్ల కాలయాపన చేసి పాలన ను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అసలు విషయాన్ని గ్రహించిన నిజాలను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. అందుకే జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అని అన్నారు. బాపు కలలు కన్న గ్రామీణ స్వరాజ్యం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పటిష్ఠంగా అమలుకు, రాజ్యాంగాన్ని కపాడుకునుటకే ఈ ర్యాలీ ముఖ్యోద్దేశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముల సునీతమురలీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మార్కెట్ డైరెక్టర్ ఆవుల భిక్షపతి, మండల నాయకులు రాజేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వాసం సుధాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జహంగీ, గ్రామ నాయకులు కృష్టు, నంద్య, యూత్ మండల అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ గంగన్న, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామ అధ్యక్షులు రంజిత్ రెడ్డి, రమేష్, కొండ యకన్న, కిరణ్, మండల యూత్ నాయకులు కుంట శ్రీను, గంధసిరి ఉపేందర్, నాయకులు బిక్కు దుండి వెంకన్న, కంటెస్టెడ్ సర్పంచ్ క్యాండిడేట్ సైదమ్మ, మనోజ్, జగన్, ఎస్టీ నాయకులు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సబ్బులు రామచంద్రు, మెతుకు రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకొని జీవితంలో స్థిరపడాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్ నగర్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ క్రాష్ కోర్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులకు రీడింగ్ చైర్స్, మరియు ప్యాడ్ లను అలాగే వేసవి కాలాన్ని దృష్టి ఉంచుకొని క్యాప్ లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నెలల క్రితం మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ లో ఉన్న మూడు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించి, మంచి ర్యాంకు సాధించిన 200 మంది విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసుకొని ఉచితంగా ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం శిక్షణ ఇప్పించడం జరిగిందని అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం క్రాష్ కోర్స్ ను హాస్టల్ వసతి కల్పించి నిర్వహిస్తున్నామన్నారు. హాస్టల్ లో ఉంటూ చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్స్ భగవంతచారి, కౌసర్ జహాన్, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తున్నారని, వారికి వచ్చినటువంటి సందేహాలు ఎప్పటికప్పుడు తీరుస్తున్నారని, సెలవులు ఉన్నప్పటికీ వారు చాలా శ్రద్ధ వహించి విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని అన్నారు. ఖచ్చితంగా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు మంచి ర్యాంకు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న 25 రోజుల పాటు క్రమశిక్షణ కలిగి మంచిగా చదువుకొని ఏదేని మంచి ప్రొఫెషన్ లో సీటు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. మంచి ర్యాంకు వస్తే మీకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో , ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రీ సీటు వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఎమ్మెల్యే ముఖ్య కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ**





ఆత్మకూర్ ఏప్రిల్ 08 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక శ్రీవాణి హైస్కూల్లో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ వారు నిర్వహించిన క్యాంపులో శ్రీవాణి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్లను 190 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలను నాటక ప్రదర్శనలను ప్రదర్శించారు. మంచి ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులను పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ టీ జే విశ్వేశ్వర్ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాములు పాఠశాల ప్రిన్సిపల్ లతా, గంగాధర్,అభిలాష, హెచ్ ఎస్ జి స్టేట్ సెక్రటరీ సంజీత్ నాయుడు, క్యాంపు ఆఫీసర్స్ ఆర్ హరికృష్ణ, రాము నాయక్, స్కౌట్స్ మాస్టర్ రాఘవేంద్ర, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్స్ కాలనీకి కృషి చేస్తున్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు

**చిర్రగోని ఉదయ్ ధీర్**



మహబూబాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక దోభీ ఘాట్ వెనుక గత రెండు సంవత్సరాల క్రితం 58 మంది జర్నలిస్టుల జిల్లా కలెక్టర్ మంజూరీ చేసిన జర్నలిస్ట్స్ కాలనీ కి తన సీడీఏఫ్ నిధుల నుండి తొమ్మిది లక్షల పై చిలుకు నిధులను విద్యుత్ సౌకర్యం కోసం పనులు ప్రారంభించేందుకు మంజూరీ ఇప్పించి నేడు పనులు ప్రారంభించెందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కు, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన ,రానున్న రోజుల్లో జర్నలిస్ట్స్ కాలనీ అభివృద్ధి కి కంకణ బద్దున్నయి ఉంటానని, రోడ్లు, డ్రైనేజ్ లు ముఖ్యంగా ఇందిరమ్మ గృహాలు తన పూచీ అంటూ తెలిపిన ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ గౌడ్ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ వృత్తినే పరమావదిగా ఎండ నకా వాననకా ప్రజల మధ్య తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికి తప్పకుండా పాటుపడాలని ఇంకా ఇప్పటివరకూ లబ్ది చేకూరని జర్నలిస్టులకు ఇల్లస్థలాల మంజూరీకి కృషిచేయాలని కోరారు.

# సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మే మాసంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 1 నుండి 31వ తేదీ వరకు పలు క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి 25 వరకు నగరంలోని ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందని, అందుకు తగిన విధంగా అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి విద్యాశాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా క్రీడా శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో పాలు, గుడ్లులాంటి అల్పాహారం అందించాలని సూచించారు. క్రీడాకారుల స్పందనకు అనుగుణంగా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ప్రతిభకు మెరుగులు దిద్దుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 22 క్రీడాంశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థులు, యువత పాల్గొనేలా కృషి చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు క్రీడా సంఘాల బాధ్యులను కోరారు. హనుమకొండ జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను పాల్గొనేలా చేయడంలో వ్యాయామ శిక్షకుల పాత్ర కీలకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర , జాతీయస్థాయి పోటీలలో బంగారు, తదితర పతకాలను సాధించారని పేర్కొన్నారు. జెఎన్ఎస్ అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు దోహదపడతాయని అన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించేలా ప్రణాళిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ 30 రోజులపాటు నిర్వహించే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, రెజ్లింగ్, కబడ్డీ, క్రికెట్, లాన్ టెన్నీస్, సాఫ్ట్ బాల్, హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో క్రీడాంశాలలో పాల్గొనదలచిన క్రీడాకారులు, విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డీఈఓ వాసంతి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పింగిలి రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, ఎస్జీఎఫ్ సెక్రటరీ దస్రు నాయక్, పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సన్న బియ్యం వరం లాంటిది..

## రేషన్ లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి గ్రామ కాంగ్రెస్ నాయకులు



పెద్దమండడి. ఏప్రిల్ 8 (తీన్మార్ న్యూస్) : మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో మంగళవారము రేషన్ షాపులో సన్న బియ్యం కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షులు పోలకపాటి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. వారితో పాటు కొర్రపాటి సుదర్శన్. కొత్త కాపు వెంకటేశ్వర రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. నిరంజన్. రాజశేఖర్. భాస్కర్ రెడ్డి. గుపని వెంకటేష్. రవీందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని రేషన్ కార్డు లబ్ధిదారులు చదివి నిజం చేసుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి. వనపర్తి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిండెంట్ దార ప్రసాద్, మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి : హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ని 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగ ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రూట్ మ్యాపును తయారుచేసి వెంటనే అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని కూడా వారంలోగా ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు సంచులు సరిపోను నిల్వ ఉంచాలని, ధాన్యము తూచే కాంటాలు సరిగా ఉన్నాయా లేదా అని ముందే చూసుకోవాలన్నారు. ధాన్యంలో తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో పేమెంట్స్ జరగాలని అన్నారు. క్రమ పద్ధతిలో రైతులకు కూపన్లు అందజేయాలని, వాటి ప్రకారంగానే కొనుగోలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న జరిగే జాబ్ మేళాకు పక్కడ్బందీ ఏర్పాట్లు



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఈ నెల 11వ తేదీన వరంగల్ నగరంలోని సికే నాయుడు కన్వెన్షన్ హాల్ లో జరిగే జాబ్ మేళా కు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 11న ఉదయం 9:30 గంటల నుండి జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పై నిర్వాహకులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అంకితభావంతో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రణాళిక బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. 60కు పైగా వర్చుసా, జంపాక్, ఫ్యాక్ కోన్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొని వేలాది మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న నేపథ్యంలో మెప్మా, డిఆర్డీఓ, జిల్లా సంక్షేమ, యువజన శాఖలు, ఉపాధి కల్పన తదితర సంబంధిత శాఖల ద్వారా నిరుద్యోగ యువత పెద్దఎత్తున నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనితోపాటు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారికి వేసవి దృష్ట్యా జాబ్ మేళాకు హాజరయ్యే వారికి ఇబ్బందులు కలుగకుండా భోజనం, మంచి నీటి సౌకర్యం, అంబులెన్స్, ఆరోగ్య శిబిరం, నిరంతారాయ విద్యుత్తు, అగ్నిమాపక యంత్రాలు, పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కాగా, ఇటీవల మంత్రి శ్రీమతి కొండా సురేఖ క్యూఆర్ కోడ్ తో గల పోస్టర్ విడుదల చేశారని, వరంగల్ జిల్లా నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకొవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఏసీపీ. నందిరామ్ నాయక్, జిల్లా అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, సంబంధిత అధికారులతో జిల్లా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్, మరియు జాయింట్ వర్కింగ్ కమిటి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీస్ రీ ఆర్గనైజేషన్ పై డెవలప్మెంట్ యాక్టివిటీస్ గురించి ,జన ఔషధీ గురించి,%టజూశీం% ఫార్మర్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ గురించి సవివరంగా చర్చించడం జరిగింది. జిల్లా నుండి కొత్త %జూఖఎం% గుర్తించడం జరుగుతుందని,జన ఔషధీ కేంద్రాలను గుర్తించడం ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ నీరజ, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఆర్టికల్చర్ అధికారి ఫిషరీస్ నాగమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనతోనే ఆర్థిక ప్రగతి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పరిశ్రమల స్థాపనతోనే ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మంగళవారం జిల్లా పరిశ్రమలు ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమావేశం నిర్వహించారు. జిల్లాలో టీజీ ఐపాస్ క్రింద ద్వారా వివిధ శాఖలకు సంబంధించి పరిశ్రమలు నెలకొల్పుటకు ఇప్పటివరకు 1365 యూనిట్ల మంజూరుకు ప్రతిపాదనలు చేరుకోగా, 1076 దరకాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, 180 ప్రతిపాదనలు అసంపూర్తిగా ఉన్నందున వివిధ కారణాల వల్ల తిరస్కరిస్తూ నిబంధనల ప్రకారం పూర్తి సమాచారంతో తిరిగి సమర్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా వివిధ శాఖల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి మంజూరుకు అనుమతులు ఇచ్చే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేయాల్సిందిగా ఆదేశించడం అయినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు. పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రిస్ రమేష్, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డా. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్



ఆదిలాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఈనెల14న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ ని మర్యాదపూర్వ కలిసి జయంతి సంబంధిత గోడ పత్రాలను విడుదల చేసి మాజీ జడ్పీ చైర్మన్ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్ సోంకాంబ్లే, కామరాజ్ వాఘ్మారే, జనరల్ సెక్రటరీ, శివాజీ పవార్ ఉపాధ్యక్షుడు, గౌతమ్ సోమోర్, రాజవర్ధన్ మస్కే. సత్యానంద్ భావలే,శివాజీ వావల్కర్ కచ్రుబా డావ్లే, ఆనందరావు గోప్నే,తదితరులు పాల్గొన్నారు.

# సర్వర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం

## స్మారక స్థూపం వద్ద ఘన నివాళులర్పించిన ఎంసిపిఐ(యూ) పార్టీ నేతలు, గ్రామస్తులు



ములుగు, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): పేదరిక నిర్మూలన, సమానత్వం కోసం ఉద్యమించి ప్రాణ త్యాగం చేసిన ఎంసీపీఐ(యూ) నేత కామ్రేడ్ ఎండి. సర్వర్ ఆశయాలతో పాటు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య అన్నారు. పీడిత ప్రజల అభ్యున్నతికై పోరాడిన ఉద్యమనేత కామ్రేడ్ ఎండి సర్వర్ 38వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రామచంద్రపురం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఎంసీపీఐ(యూ) పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి, జెండా ఎగరవేసి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి, చంద్రయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ ప్రజల కోసం త్యాగధనుడు యం.డి. సర్వర్ చేసిన సేవలు మరువలేనివని, పేదరిక నిర్మూలనకు కోసం నిరంతరం ఉద్యమించిన సర్వర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరస్మరీనీయులుగా నిలిచారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, బేతి రాజిరెడ్డి,సాయిరెడ్డి,రాస రాజన్న,మామిడిశెట్టి చిన్న మల్లయ్య, వడ్లూరి వెంకన్న, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల ఆరోగ్యం పై పోషకాహారం అందించడం పట్ల కుటుంబ సభ్యులు భర్తలు బాధ్యత వహించాలి

-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి తీన్మార్ న్యూస్ ఏప్రిల్ 08: గర్భిణీల ఆరోగ్యం పై పోషకాహారం అందించడం పట్ల కుటుంబ సభ్యులు భర్తలు బాధ్యత వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిముఖ్యఅతిధిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలలో రక్తహీనతను అధిగమించవచ్చున్నారు. గర్భిణీల ఆరోగ్యం పట్ల,పోషకాహారం అందించడం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల కుటుంబ సభ్యులకు, భర్తలకు పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు.బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించేలా అవగాహన కల్పించాలన్నారు. మురిపాలు పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంపందుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తూ తల్లీబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి పిల్లవాడికి సంబంధించిన ఆరోగ్య వివరాలు నిర్వహించాలన్నారు.గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యం పై అవగాహన కలిగించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోషణ ట్రాకర్ అప్లికేషన్ కూడా వినియోగించాలని సూచించారు.ఏప్రిల్ 8 వతేది నుండి 22 వ తేదీ వరకు నిర్వహించనున్న పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ప్రజలలోకి చురుకుగా అవగాహన కల్పించిన సిబ్బందికి అవార్డులు ఇస్తామని కలెక్టర్ చెప్పారు.మహిళా,శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పోషకాలు కలిగిన ఆహార పదార్థాల స్టాల్ ను కలెక్టర్ తిలకించారు.బాలింతలకు బాలామృతం అందించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్ యాదయ్య,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సిడిపివోలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలోనే విద్యార్థులను చేర్పించండి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపు




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం ఈరోజు కాటారం మండలంలోని కాటారం గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, ర్యాలీని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు అమ్మ ఆదర్శ పాఠశాలలనే పథకం ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాలను కల్పనకు కోట్ల రూపాయలను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకను అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుకు రావాలని ఉపాధ్యాయులంతా కలిసి ఉద్యమంలా ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల లోపల ప్రజల లోపల విశ్వాసాన్ని నమ్మకాన్ని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో వినూత్నంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ చేపట్టిన ఈ బడిబాట కార్యక్రమం చాలా అభినందనీయమని జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు ఈ బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకునే బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ముద్దమల్ల రాజేందర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించడం కొరకు ముందస్తుగా ఈ బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అన్ని పాఠశాల హెడ్మాస్టర్ లతో నిన్ననే సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించాల్సిందిగా సమాచారాన్ని అందించి, ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో అన్ని పాఠశాలల్లో ఈ యొక్క బడిబాట కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించామని, ఈరోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మన జిల్లాకు రావడం, బడిబాట కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా శుభ సూచకమని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు, హెడ్మాస్టర్లు, విద్యార్థిని తల్లిదండ్రులు యువకులు, శ్రేయోభిలాషులు అందరూ ఒక ఉద్యమంలా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ కార్యాలయ అధికారులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్, సెక్టోరియల్ అధికారులు దుప్పటి రాజగోపాల్, సి ఎం ఓ సామల రమేష్, జిసిడిఓ శైలజ, మరియు డీసీఇబీ అసిస్టెంట్ సెక్రటరీ కిషన్ రెడ్డి లతో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉమారాణి, లతోపాటు గ్రామ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్ లు పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళలకు ఆహార భద్రతపై శిక్షణ నిర్వహించాలి

ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ (%ణూూజ%) కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల శ్రేయస్సు కోసం వ్యాపారస్తులు ఆహార భద్రత యొక్క ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన మరియు గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం మరియు వాటిని నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు. %ఖీూూజ% కి సంబంధించి, ఆహార భద్రత మరియు ధ్రువీకరణ వ్యవస్థ కింద ఆహార వ్యాపారాలకు క్రమబద్ధమైన శిక్షణ నిర్వహించాలన్నారు. ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల మరియు వసతి గృహ ఆవరణలో మునగ మరియు ఔషధ మొక్కలను అధికంగా నాటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో లభ్యం అయ్యే ఇప్పపువ్వు కాజు, బాదం కంటే ఎక్కువ పోషక విలువలు ఉన్నాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మరియు గర్భిణీలకు మంచి పోషక ఆహారం అందించాలని అన్నారు. వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ యొక్క ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ మరియు మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించిన వారికి జరిమానా మరియు వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

ఈ నెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ, రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పర్యవేక్షణ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్






జనగామ జిల్లా, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ నెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో ఇప్పటివరకు స్వీకరించిన ఆన్లైన్ దరఖాస్తుల విషయాలపై ఆరా తీశారు. జిల్లాలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వచ్చిన దరఖాస్తుదారుల భూముల పరిశీలనను వేగంగా చేపట్టాలని, అభ్యంతరాలు లేని వాటికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా దరఖాస్తుదారులకు చరవాణి ద్వారా మరోసారి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద పూర్తిస్థాయి రుసుములు చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. ఈ మేరకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకోవాలని, యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in% లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను మునిసిపల్, ఎంపిడిఓ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలోనూ అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎస్సీడీఓ విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, టీపీఎస్ ప్రశాంతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహస్వామి



మహబూబాబాద్, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ కొందరికో సంబంధించిన వ్యక్తి కాదని, ప్రపంచంలోని అందరికీ చెందిన వాడని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థపరులు తమ సుఖం కోసమే జీవిస్తారని, సామాన్యులు తమ కుటుంబ సంక్షేమం కోసమే మనుగడ సాగిస్తారని, మహనీయులు మాత్రం సమాజ కళ్యాణం కోసం తమ జీవితాన్ని అర్పిస్తారన్నారు. అట్టి మాన నీయులైన మహనీయుల జీవిత చరిత్రలు సామాన్యులకు, ముఖ్యంగా యువతి, యువకులకు మార్గదర్శకాలని, ఈ ప్రపంచానికి మానవత సుగందాలు పంచిన జ్ఞాన సూర్యుడైన గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బాల్య దశలోనే చదివి ఆయనను ఆదర్శంగా స్వీకరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మేటి మానవతా మూర్తిగా మరియు విజ్ఞాన జ్యోతిగా, భాషకందని త్యాగశీలిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతరత్నగా ప్రపంచంలోనే మొదటి మేటి మేధావిగా బోధిసత్వునిగా, నవబుద్ధునిగా వెలుగొంది ఎందరికో ఆదర్శ ప్రాయుడు అయినాడని అన్నారు.ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్క దళితుల లేదా భారత పీడిత ప్రజల విమోచకుడే కాదు ఆయన ఆఫ్రికా ఖండంలోని వివిధ నల్లజాతీయులకు, అమెరికాలోని ఆఫ్రో అమెరికన్లకు, ఐ రూప దేశాలలోని రోమాలకు జపాన్ లోని బురాకుమిన్ లకు ఒక స్ఫూర్తి ప్రదాత మరియు వైతాళికుడు. భారతదేశంలోని దళితుల వలెనే ఈ ప్రాంతాలలో వివక్షతకు గురి అవుతున్న నల్లజాతి ప్రజలు డాక్టర్ అంబేద్కర్ ఆదర్శ జీవితాన్ని మరియు అనితర సాధ్యమైన ఆయన ఉద్యమ చరిత్రను అధ్యయనం చేస్తున్నారనీ,ఆయన ఆలోచన విధానమే వారి ప్రగతికి సుగతికి మార్గదర్శకమని నమ్మి ముందుకు సాగుతున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వ్యాసరచన పోటీల సమన్వయకర్త వెనగంటి శుభ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున సాయం అందించాలి

ఇల్లు కోల్పోయిన బాధితులకు ఐదు లక్షల రూ. సాయం అందించాలి

బడే నాగజ్యోతి, మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్

గోవిందరావుపేట, ఏప్రిల్ 08 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలలో నిన్న కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ములుగు మాజీ జడ్పీ చైర్మన్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలంలోని కోటగడ్డ గ్రామాల రైతులతో కలిసి నష్టపోయిన పంట పొలాలను మరియు ఇండ్లను పరిశీలించారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని అని అన్నారు. వడగండ్ల వర్షంతో కూలిపోయిన ఇండ్లకు 5 లక్షల రూపాయలు సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, పలు గ్రామాలలో గాలి బీభత్సంతో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, మిర్చి, రైతులకు ప్రభుత్వం వెంటనే ఆర్థికసహాయం అందించాలి. వాతావరణ శాఖ ముందస్తు చర్య లేకపోవడంతో భారీగా నష్టపోయిన రైతులు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సందర్భం కాదు మానవత దృక్పథంతో రైతులను ఆదుకోవాలని బడే నాగజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, నాం పూర్ణచందర్, మల్లేష్ గౌడ్, ఐలయ్య, గడ్డం తిరుపతమ్మ, పాల్వాయి మల్లమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

ముంబై, ఏప్రిల్ 8 : దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. సుంకాల దెబ్బకు కుప్పకూలిన సూచీలు ఆ మరుసటి రోజు మంగళవారం భారీగా లాభపడ్డాయి. ఆసియా, యూరప్ మార్కెట్లు భారీగా లాభపడం కలిసొచ్చింది. దీంతో ఇంట్రాడేలో 1,700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 1,089 పాయింట్లు ఎగబాకి 74,227 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 374.25 పాయింట్లు అందుకొని 22,535. 85 పాయింట్ల వద్ద ముగిసింది. గత మూడు రోజులుగా నష్టపోయిన సూచీ భారీగా లాభపడటం విశేషం. దీంతో మదుపరులు రూ.7 లక్షల కోట్లకు పైగా సంపదను పోగేశారు. బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,32,042.69 కోట్లు పెరిగి రూ.3,96, 57,703.44 కోట్లకు చేరుకున్నది. బ్లూచిప్ సంస్థలైన ఎస్బీఐ, ఎల్అండ్టీ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, జొమాటో షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేరు 2.58 శాతం లాభపడి టాప్ గెయినర్గా నిలువగా..కన్స్యూమర్ డ్యూరబుల్ 2.38 శాతం, టెలికాం 2.32 శాతం, ఇండస్ట్రీ 2.03 శాతం, ఎనర్జీ 2.03 శాతం, టెక్నాలజీ 1.97 శాతం, హెల్త్కేర్ 1.94 శాతం, ఐటీ 1.77 శాతం పెరిగాయి.

# జియో ఫైనాన్స్ నుంచి డిజిటల్ రుణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 : సెక్యూరిటీలపై డిజిటల్ రుణాల మంజూరు విభాగంలోకి జియో ఫైనాన్స్ లిమిటెడ్ ప్రవేశించింది. 9.99 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. తక్కువ వడ్డీకే కేవలం పది నిమిషాల్లోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపింది. ఇందుకోసం జియో ఫైనాన్స్ ప్రత్యేకంగా యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒకేచోట అన్ని రకాల ఆర్థిక సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ యాప్ను తీర్చిదిద్దినట్టు, తద్వారా వేగవంతంగా రుణాలు మంజూరు చేయడానికి వీలు పడుతుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఆర్థిక అవసరాలకోసం షేర్లు, మ్యూచువల్ ఫండ్ల తాకట్టుపెట్టుకొని రుణాలు ఇస్తున్నది. మూడేండ్లలోపు కాలపరిమితితో రూ.కోటి వరకు రుణాలు ఇస్తున్నది.

# వడ్డీరేట్లు పావుశాతం తగ్గే అవకాశం

## నేడు ఆర్బీఐ పరపతి సమీక్షలో నిర్ణయం

**ముంబై, ఏప్రిల్ 8:** రిజర్వు బ్యాంక్ గవర్నర్గా సంజయ్ మల్హోత్రా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ద్వై-పాక్షిక ద్రవ్యపరపతి సమీక్షను బుధవారం ప్రకటించబోతున్నారు. ఈ సారి సమీక్షలో వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషకుల అంచనా. ఫిబ్రవరి సమీక్షలోనూ ఆర్బీఐ వడ్డీరేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. మే 2020 తర్వాత తొలిసారీగా వడ్డీరేట్లలో కోత పెట్టింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ బ్యాంకులు క్రమంగా వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ట్రంప్ టారిఫ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి ఈసారి సమీక్షలో వడ్డీరేట్లను కోత పెట్టాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానిస్తున్నారు. బుధవారం ఉదయం 10గంటలకు ఆర్బీఐ తన సమీక్షను ప్రకటించబోతున్నది.




# వేసవిలో వ్యాయామం..

భానుడు భగభగ మండుతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే ప్రతాపం చూపిస్తున్నాడు. ఇక వ్యాయామం చేసేవారికైతే.. ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. ఈ క్రమంలో రెగ్యులర్గా ఎక్సర్సైజ్ చేసేవాళ్లు.. వేసవిలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేకుంటే.. తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఉదయం 8 గంటలలోపే వ్యాయామం పూర్తయ్యేలా చూసుకోవాలి. ముఖ్యంగా జాగింగ్ చేసేవాళ్లు మరింత ముందే ఇంటికి తిరుగుముఖం పట్టాలి. సాయంత్రమైతే.. 6 గంటల తర్వాతే మొదలుపెట్టాలి.


మైదానాల్లో కాకుండా.. చెట్లు ఎక్కువగా ఉండే పార్కుల్లో వ్యాయామం చేయడం మంచిది.

ముదురు రంగులు కాకుండా.. తేలికపాటి, లేతరంగు దుస్తులతోపాటు తలకు టోపీ తప్పకుండా ధరించాలి.

వేసవిలో అతిగా వ్యాయామం చేయకపోవడమే మంచిది. ఈకాలంలో శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం.

రోజూ గంట వ్యాయామం చేసేవాళ్లు.. వేసవిలో 45 నిమిషాలు చేస్తే సరిపోతుంది.

ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం.. ఆరోగ్యానికి చేటు చేస్తుంది. కాబట్టి, వ్యాయామానికి వెళ్లేముందు, వచ్చిన తర్వాత కూడా తగినంత పోషకాహారం తీసుకోవాలి. సహజ ప్రొటీన్ వనరులకు ప్రాధాన్యం ఇవ్వాలి. శరీరం హైడ్రేటెడ్గా ఉండేలా చూసుకోవాలి.



వేసవిలో చెమట వల్ల శరీరం ఎక్కువగా నీటిని కోల్పోతుంది. దాంతో.. వేగంగా డీహైడ్రేషన్కు గురవుతుంది. కాబట్టి, వ్యాయామం చేసేటప్పుడు మధ్యమధ్యలో తగినన్ని నీళ్లు తీసుకుంటే మంచిది. అలాగే ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే అరటిపండ్లు, నారింజ, అవకాడో తింటే మేలు.

వేడివల్ల అలసట, వడదెబ్బ లాంటి ప్రమాదాలను ముందుగానే అర్థం చేసుకోవాలి. అధిక చెమట, బలహీనత, తల తిరగడం, వికారంతోపాటు తలనొప్పి లాంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వ్యాయామం నిలిపేయాలి.

ఇక జిమ్లో వ్యాయామం చేసేటప్పుడు ఛాతీనొప్పి, తలతిరగడం, ఊపిరి ఆడకపోవడం, గుండె వేగంగా కొట్టుకోవడం లాంటి లక్షణాలు కనిపించినా.. వ్యాయామాన్ని ఆపేయాలి.

# పిల్లల తెలివికి కాలుష్యం కాటు




పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సెలోనా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది.

పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.

# చిక్కుల్లో చిన్నారి కళ్లు

ఇప్పటి తరం పిల్లలకు కళ్లద్దాలు త్వరగా వచ్చేస్తున్నాయి. వయసు పెరిగే కొద్దీ అద్దాల వాడకం సహజమే. కానీ, చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి.

స్క్రీన్లకు అతుక్కుపోవడం: ఇప్పటి పిల్లలు మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్, టీవీలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు. వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది. ఆటలు లేని జీవితం: ఆరు బయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటి గోడలకే పరిమితమై పోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడి పోతున్నాయి. చెడు తిళ్లు: కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ, సి, ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్ఫుడ్ వెంట పరిగెడుతున్నారు. కంటిచూపు తగ్గడానికి పోషకాహారం తినకపోవడమూ ఓ కారణమే. చదవడంలో ఇబ్బందులు: తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతున్నాయి.



# గ్లాసెడు నీళ్లలో చిటికెడు ఉప్పు

తాగే నీళ్లలో చిటికెడు ఉప్పు కలుపుకోవడం పాత అలవాటే. దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అంతేకాదు కొన్ని రకాలైన ఆరోగ్య సమస్యలకు దీన్ని పరిష్కారంగా భావిస్తారు.

రక్తపోటు సమతూకంలోఉప్పు అధిక మోతాదులో తీసుకుంటే రక్తపోటు పెరుగుతుంది. కానీ, కొద్దిమొత్తంలో తీసుకుంటే మాత్రం రక్తంలో ఫ్లూయిడ్లను సమతూకంలో ఉంచుతుంది. అలా రక్తపోటు ఆరోగ్యకరంగా ఉంటుంది.



**అరుగుదల సాఫీగా**

ఉప్పు మన జీర్ణవ్యవస్థలో కీలకంగా ఉండే లాలాజలం ఉత్పత్తిని, జీర్ణశక్తి ఎంజైములను క్రియాశీలం చేస్తుంది. నీళ్లలో చిటికెడు ఉప్పు వేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. పోషకాలు శరీరానికి సరిగ్గా అందుతాయి.

**హైడ్రేషన్ పెరుగుతుంది**

ఉప్పులో ఉండే సోడియం మన శరీరంలో ద్రవాలను క్రమబద్ధం చేస్తుంది. నీళ్లకు చిటికెడు ఉప్పు కలిపితే శరీరం నీళ్లను తేలిగ్గా అరాయించుకుంటుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత, బాగా చెమటపట్టిన తర్వాత ఇలా చేయడం మంచిది.

**ఎలక్ట్రోలైట్లు తిరిగి వస్తాయి**

శారీరక శ్రమ కారణంగా శరీరం సోడియం, పొటాషియం లాంటి ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. తాగేనీళ్లలో ఉప్పు కలుపుకొంటే నష్టపోయిన ఎలక్ట్రోలైట్లు తిరిగి శరీరానికి సమకూరుతాయి. నాడులు, కండరాలు, కణాల పనితీరు మెరుగుపడుతుంది.

**డిటాక్సిఫై చేస్తుంది**

ఉప్పులో యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో పేరుకున్న టాక్సిన్లు, ప్రమాదకరమైన బ్యాక్టీరియాను పారదోలుతాయి. నీళ్లలో ఉప్పు వేసుకుంటే అది శరీర మలినాలను తొలగించడంలో దోహదపడుతుంది. ఆరోగ్యానికి హామీ ఇస్తుంది.

**నాణ్యమైన నిద్ర**

కార్టిసోల్, అడ్రినలిన్ లాంటి ఒత్తిడి హార్మోన్ల మీద ఉప్పులో ఉండే సోడియం ప్రభావం చూపుతుంది. పడుకునే ముందు నీళ్లలో చిటికెడు ఉప్పు కలుపుకొని తాగితే ఒత్తిడి హార్మోన్లను అదుపులో పెట్టుకోవచ్చు. నిద్రలో నాణ్యత మెరుగుపర్చుకోవచ్చు.

**శక్తి స్థాయిలు పెరుగుతాయి**

కణాలు శక్తిని విడుదల చేయాలంటే శరీరంలో తగినంత ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ ఉండాల్సిందే. నీళ్లలో కలిపే కొంచెం ఉప్పుతో ఈ సమతూకాన్ని సాధించవచ్చు. దీంతో శరీరాన్ని నిస్సత్తువ ఆవహించదు. రోజంతా శక్తిమంతంగా గడపవచ్చు.

చర్మ ఆరోగ్యంలో సహజమైన ఉప్పులో ఉండే మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు చర్మ ఆరోగ్యానికి మేలుచేస్తాయి.

# కోల్‌కతాపై లఖ్‌నవూ విజయం

## 4 పరుగుల తేడాతో గెలుపు




ఐపీఎల్ 18వ సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్‌కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. నైట్‌రైడర్స్ ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) శుభారంభం చేసినా ఆ తర్వాత ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్? ఆడాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) పరుగుల సునామీ సృష్టించారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది.కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూ-రన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నోకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఆచితూచి ఆడిన ఓపెనర్లు మార్క్‌రమ్, మిచెల్ మార్ష్.. తెలివిగా బ్యాటింగ్ చేశారు. టైట్ బౌలింగ్‌ను గౌరవించిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించింది. పవర్ ప్లేలో స్పెన్సర్ జాన్సన్‌పై ఎదురు దాడికి దిగిన ఈ జోడీ.. వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌ను ఆచితూచి ఆడింది. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 56 పరుగులే చేసింది. ఆ తర్వాత కూడా వరుణ్‌ను గౌరవించిన ఈ ఇద్దరూ మిగతా బౌలర్లపై విరుచుకుపడ్డారు. హాఫ్ సెంచరీ ముంగిట మార్క్‌రమ్(47)ను హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్‌లో కవర్స్ దిశగా బౌండరీ బాదిన మిచెల్ మార్ష్.. 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన అతను స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా బౌలింగ్‌లో భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. భారీ సిక్స్‌లు బాదాడు. అతనికి తోడుగా నికోలస్ పూరన్ కూడా చెలరేగడంతో లక్నో స్కోర్ బోర్డు పరుగెత్తింది. సెంచరీ దిశగా సాగిన మిచెల్ మార్ష్‌ను రస్సెల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మార్ష్ ఔటైనా.. పూరన్ తన దూకుడు కొనసాగించాడు. హర్షిత్ రాణా బౌలింగ్‌లో లాంగాన్ దిశగా భారీ సిక్స్ బాది 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో 0,4,6,4, 6తో 24 పరుగులు పిండుకున్నాడు. చివరి రెండు ఓవర్ల కేకేఆర్ బౌలర్లు కట్టడిగా బౌలింగ్ చేయడంతో లక్నో 238 పరుగులకే పరిమితమైంది.

### విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం

### అజింక్యా రహానే కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. ఇది చాలా టైట్ గేమ్ అని, విజయం కోసం ఆఖరి వరకు పోరాడమని తెలిపాడు.'ఇది చాలా టైట్ గేమ్. టాస్ సందర్భంగా నేను చెప్పినట్లే 40 ఓవర్ల పాటు పిచ్ ఒకేలా ఉంది. విజయం కోసం మేం సాయశక్తులా ప్రయత్నించాం. ఇదో గొప్ప మ్యాచ్. కేవలం 4 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. 230 ప్లస్ రన్స్ చేజ్ చేస్తున్నప్పుడు వికెట్లు కోల్పోవడం అత్యం సహజం.'అని రహానే తెలిపాడు.అయితే తమ ప్రధాన స్పిన్నర్లు అయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడిగా బౌలింగ్ చేయకపోవడమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందని రహానే అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు ఇది అత్యుత్తమైన వికెట్. అయితే మేం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాం. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రించాం. సునీల్ నరైన్ బంతితో కాస్త ఇబ్బంది పడ్డాడు. సాధారణంగా సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తారు. కానీ బౌలర్లకు ఇది కఠినమైన పిచ్.'అని రహానే చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు. అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రతి, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.



# రోహిత్‌కు అరుదైన గౌరవం

భారత్ క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిచాడు. మహేంద్రసింగ్ ధోనీ తర్వాత ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. వరుసగా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గాడు. దాదాపుగా 15ఏళ్లుగా భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్ అనేక విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు టీమ్ఇండియాతోపాటు అటు ముంబయి క్రికెట్‌లోనూ రోహిత్ తనదైన ముద్ర వేశాడు. ఈ నేపథ్యంలో క్రికెట్‌కు అందించిన సేవలకుగానూ ముంబయి క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌కు అరుదైన గౌరవం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ముంబయిలో ప్రఖ్యాతిగాంచిన వాంఖడే స్టేడియంలోని ఓ స్టాండ్‌కు కెప్టెన్ రోహిత్ శర్మ పేరు పెట్టాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్‌గా ముంబయి అసోసియేషన్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలోనే స్టేడియంలోని ఓ స్టాండ్‌కు ప్రముఖుల పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయట. అందులో రోహిత్ శర్మ పేరు కూడా ఉందని టాక్. క్లబ్ మెంబర్లు కూడా రోహిత్ పేరునే దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. దీనిపై ఏప్రిల్ రెండో వారంలో అధికారిక అనౌన్స్‌మెంట్ రానుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే వాంఖడేలో హిట్?మ్యాన్ పేరిట ఓ స్టాండ్ చూసే ఛాన్స్ ఉంది. స్టేడియంలో దాదాపు అన్ని స్టాండ్లకు పలువురు మాజీలు, ప్రముఖుల పేర్లు పెట్టారు. దీంతో ప్రస్తుతం ప్రెసిడెంట్ బాక్స్‌కు పైన ఉన్న గ్రాండ్ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెట్టే అవకాశం ఉంది. కాగా, వాంఖడేలో ఇప్పటికే పలువురి పేర్లు ఆయా స్టాండ్లకు ఉన్నాయి. ఈస్ట్ స్టాండ్‌కు సునీల్ గావస్కర్, వెస్ట్ స్టాండ్?కు విజయ్ మర్చంట్, నార్త్ స్టాండ్‌కు సచిన్ తెందూల్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్ పేర్లు ఉండగా, మీడియా గ్యాలరీ బాల్ ఠాక్రే పేరిట ఉంది. 2023 నవంబర్‌లోనే ముంబయి క్రికెట్ అసోసియేషన్ సచిన్ లైఫ్ టైమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. నార్త్ గ్యాలరీకి సమీపంలో 22 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సచిన్ యాభై ఏళ్ల జీవితానికి నిదర్శనంగా ముంబయి అసోసియేషన్ ఈ విగ్రహాన్ని స్టేడియంలో ఉంచింది.



# ఫుల్ ఖుషీలో బెంగళూరు ఫ్యాన్స్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఆర్సీబీ 2025 ఐపీఎల్ సీజన్‌ని అద్భుతంగా స్టార్ట్ చేసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఓడిపోయింది. ఆరు పాయింట్లతో టేబుల్‌లో మూడో ప్లేస్‌లో ఉంది. చాలా సంవత్సరాలుగా కొంతమంది స్టార్ ప్లేయర్లపైనే అతిగా ఆధారపడిన ఆర్‌సీబీ ఇప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తోంది. బలమైన జట్టును నిర్మించి, టీమ్‌ని అద్భుతంగా నడిపిస్తున్న కెప్టెన్ రజత్ పటీదార్‌కే ఈ క్రెడిట్ దక్కుతుంది. అలానే ఓ అరుదైన రికార్డును పటీదార్ సొంతం చేసుకున్నాడు. ఆర్‌సీబీ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో గ్రాండ్ విక్టరీలు అందుకుంది. టాప్ టీమ్‌లు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ ని హోమ్ గ్రౌండ్‌లో ఓడించింది. వరుసగా ఈడెన్ గార్డెన్స్, చెపాక్ వాంఖడేలో అద్భుత విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో మరే ఇతర కెప్టెన్ కూడా ఒకే సీజన్‌లో ఇలా చేయలేక పోయాడు. అరుదైన ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా పటీదార్ నిలిచాడు.ఐపీఎల్‌లో ఒకే సీజన్‌లో రెండు జట్లు మాత్రమే తమ సొంత స్టేడియంలలో KKR, CSK, M లను ఓడించాయి. మొదట పంజాబ్ కింగ్స్ (గతంలో కింగ్స్ XI పంజాబ్ ) 2012లో ఈ ఘనత అందుకుంది. అయితే ఆ జట్టు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ హస్సీ నేతృత్వంలో ఓడించింది. తాజాగా ముంబయిపై ఆర్?సీబీ వాంఖడేలో గెలవడంతో అరుదైన రికార్డు అందుకున్న ఏకైక కెప్టెన్‌గా పటీదార్ నిలిచాడు. సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పటీదార్ కేవలం 32 బంతుల్లో 64 పరుగులు చేశాడు. అద్భుతమైన బ్యాటింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ సమయంలో అతడు తన బౌలర్లకు అవార్డును అంకితం చేశాడు.పటీదార్ మాట్లాడుతూ, 'ఇది అద్భుతమైన మ్యాచ్. బౌలర్లు చూపిన ధైర్యం అద్భుతం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ అవార్డు బౌలింగ్ యూనిట్‌కే చెందుతుంది. ఈ మైదానంలో బలమైన బ్యాటింగ్ జట్టును ఆపడం అంత సులభం కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ ప్లాన్స్‌ని పక్కాగా అమలు చేశారు. ముఖ్యంగా చివరి ఓవర్‌లో కృనాల్ బౌలింగ్ అద్భుతంగా ఉంది.' అని చెప్పాడు.

# పాటీదార్‌పై గావస్కర్ ప్రశంసలు



2025 ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటివరకు ఆడిన నాలుగింట్లో మూడో విజయం నమోదు చేసుకుంది. కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలో టీమ్ఇండియా లెజెండరీ సునీల్ గావస్కర్ ఆర్సీబీ కెప్టెన్? పాటీదార్?పై ప్రశంసలు కురిపించాడు. మైదానంలో అతడు ప్రశాంతంగా జట్టును నడిపించడం ఆర్సీబీ విజయాలకు ఓ కారణమని అభిప్రాయపడ్డాడు.'ఓ కెప్టెన్?గా పాటీదార్?కు జట్టులో పూర్తి స్వేచ్ఛ ఉంది. ఆ జట్టు 17ఏళ్లుగా టైటిల్ సాధించలేకపోయింది. అయితే మ్యాచ్?లు గెలవాలంటే ఏం చేయాలో వాళ్లకు ఇప్పుడు అర్థం అయ్యింది. ప్రశాంతంగా ఉండే కెప్టెన్?తోపాటు టీమ్?లోని మిగతా సభ్యులు కూడా తమ అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తున్నారు' అని ఓ స్పోర్ట్స్? పాడ్?కాస్ట్?లో గావస్కర్ పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో తొలి మ్యాచ్?లో కోల్?కతాపై విజయం సాధించిన ఆర్సీబీ, తర్వాత చెన్నైని చెపాక్?లో చిత్తు చేసింది. 17ఏళ్ల తర్వాత చెన్నైని తమ సొంతగడ్డపై ఆర్సీబీ ఓడించడం విశేషం. ఆ తర్వాత హెూం గ్రౌండ్?లో గుజరాత్?తో ఓటమి ఎదురైనా, తాజాగా వాంఖడే వేదికగా ముంబయిపై విజయంతో మళ్లీ గెలుపు బాట పట్టింది. అయితే వాంఖడేలో ముంబయిపై ఆర్సీబీ నెగ్గడం గత ఆరు మ్యాచ్?ల తర్వాత ఇదే తొలిసారి.

# ప్రియాన్ష్ శతక గర్జన..

## ఛేదనలో మళ్లీ చేతులెత్తేసిన చెన్నై



ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ముల్లనూర్ మైదానంలో ప్రియాన్ష్ ఆర్య(103) మెరుపు సెంచరీతో భారీ స్కోర్ చేసిన పంజాబ్.. మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 201కే కట్టడి చేసింది. ఈ సీజన్‌లో 190 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించని సీఎస్కే మళ్లీ విఫలమైంది. ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్), ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) పోరాడారు. ఆఖర్లో ఎంఎస్ ధోనీ(22) ధనాధన్ ఆడినా ఓటమి తప్పించలేకపోయాడు. బౌలింగ్‌లో భారీగా పరుగులిచ్చిన చెన్నై.. బ్యాటింగ్‌లో ఉ తికారేయలేక వరుసగా మూడో ఓటమి మూటగట్టుకుంది. సొంత ఇలాకాలో పంజాబ్ కింగ్స్ పంజా విసిరింది. రాజస్థాన్ చేతిలో ఓటమి నుంచి తేరుకున్న పంజాబ్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించి.. మ్యాచ్‌ను సొంతం చేసుకుంది ప్రియాన్ష్ ఆర్య() విధ్వంసక శతకం.. శశాంక్ సింగ్(54 నాటౌట్) హాఫ్ సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు 220 పరుగుల టార్గెట్ ఇచ్చింది. ఛేదనలో ఓపెనర్ రచిన్ రవీంద్ర(36) ధాటిగా ఆడాడు.కానీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(1) ఫెర్గూసన్ బౌలింగ్‌లో సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 62 వద్ద రెండో వికెట్ పడడంతో.. ఇంప్యాక్ట్ ప్లేయర్ శివం దూబే(42) ఓపెనర్ డెవాన్ కాన్వే(69 రిటైర్డ్ హర్ట్)లు మూడో వికెట్‌కు 90 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే.. దూబేను బౌల్డ్ చేసిన ఫెర్గూసన్ చెన్నైకి షాకిచ్చాడు. ఎంఎస్ ధోనీ(22), 19వ ఓవర్లో 4, 6 బాదడంతో సీఎస్కే స్కోర్ 190 దాటింది. యశ్ ఠాకూర్ వేసిన 20వ ఓవర్ తొలి బంతికే ధోనీ ఔటయ్యాడు. ఆఖరి ఓవర్లో 9 రన్స్ మాత్రమే రావడంతో చెన్నై జట్టు విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచిపోయింది.


### ప్రియాన్ష్, శశాంక్ మెరుపులతో..

సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(103) విధ్వంసక సెంచరీ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ 39 బంతుల్లోనే శతకంతో గర్జించాడీ హిట్టర్. క్రీజులో ఉన్నంత సేపు ఫోర్లు, సిక్సర్లతో సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడీ యంగ్‌స్టర్. పవర్ ప్లేలోపే 3 కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను ఆదుకున్న ప్రియాన్ష్.. 19 బంతుల్లోనే ఐపీఎల్‌లో తొలి అర్ధ శతకం బాదాడు. ఆ తర్వాత శశాంక్ సింగ్(54 నాటౌట్)జతగా కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. మరో 20 బంతుల్లోనే సెంచరీకి చేరువైన ప్రియాన్ష్ ఈ మెగా టోర్నీలో అత్యంత వేగవంతమైన వంద బాదిన నాలుగో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఇక డెత్ ఓవర్లలో మార్కో యాన్సెన్(34 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో పంజాబ్ స్కోర్ 19 ఓవర్‌కే రెండొందలు దాటింది. పథిరన వేసిన ఆఖరి ఓవర్లో శశాంక్ ఒక సిక్సర్ బాదగా.. చివరి బంతికి 3 రన్స్ తీశారు. దాంతో పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ కొట్టింది.

# పాక్ జట్టుపై మాజీల విమర్శలు



పాకిస్థాన్ క్రికెట్ కు గడ్డు కాలం నడుస్తోంది. అన్ని ఫార్మాట్లలో వరుస ఓటములతో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. జట్టు ప్రక్షళన చేస్తోన్న కూడా, ఆటగాళ్లను మారుస్తోన్న కూడా ఫలితం దక్కట్లేదు. టీ20 వరల్డ్ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చెత్త ప్రదర్శన చేసిన ఆ జట్టు.. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడిన టీ20, వన్డే సిరీస్‌లోనూ ఘోర పరాజయాన్ని అందుకుంది. దీంతో సొంత దేశ క్రికెట్ మాజీలే.. పాక్ జట్టుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ జట్టు ఫ్లాప్ షోను ఉద్దేశిస్తూ.. మరోసారి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీపై ప్రశ్నల వర్షం కురిపించాడు పాక్ మాజీ క్రికెటర్ బాసత్ అలీ. ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క ఫ్రంట్ లైన్ స్పిన్నర్‌తో ఆడటం ఏంటని ప్రశ్నించాడు. ప్రస్తుత కోచ్ ఆకిబ్ జావేద్‌ను.. తన బాధ్యతల నుంచి తప్పించాలని పేర్కొన్నాడు. "సెలక్షన్ కమిటీ రిజైన్ చేయాలి. వారికి జట్టును ఎలా తీర్చిదిద్దాలో, జట్టు కూర్పును ఎలా సెట్ చేయాలో తెలీదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇప్పటి వరకు ఫ్లాప్ షో చేస్తూనే ఉన్నారు. టమాటాలు అమ్ముకునే వారికి కూడా మీ కన్నా ఎక్కువ పరిజ్ఞానమే ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్నర్లను ఎందుకు తీసుకోలేదని వారు కూడా అడుగుతున్నారు" అని బాసత్ అలీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఇదే సమయంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతోన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. పీసీబీ ఛైర్మన్ పదవి నుంచి తప్పుకుంటారని వార్తలు వస్తోన్నాయి. తాజాగా ఈ విషయ-ంమై పీసీబీ స్పందించింది. అందులో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేసింది.




## బిజీగా ఉంటేనే..ప్రశాంతంగా ఉంటా

నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉం టాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకుని వెళ్లింది.... ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకుల ఆదరణ పొందడానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. చిత్రపరిశ్రమలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవలే 'మేరే హస్బెండ్ కీ బీవీ'తో పలకరించారు.

## చూపు తిప్పనివ్వని సికాకుళం చిన్నది

తెలుగు ప్రేక్షకులు సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మంజరి ఫడ్నీస్. తెలుగులో ఈమె చేసిన సినిమాలు తక్కువే అయినా, ఈ మధ్య కాలంలో ఈమె తెలుగు సినిమాల్లో కనిపించకున్నా ఈమె గతంలో చేసిన పాత్రల కారణంగా తెలుగు ప్రేక్షకులు గుర్తు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో ఈమధ్య కాలంలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తోంది. ఆకట్టుకునే అందం తో పాటు, ఈమె నటనకు పలు సినిమాలతో మంచి మార్కులు పడ్డాయి. అందుకే ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. 2004లో హిందీ సినిమా రోక్ సాకో తో రోక్ లో తో మంజరి ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమాతో పెద్దగా గుర్తింపు దక్కనప్పటికీ తన అందం కారణంగా ఆఫర్లను సొంతం చేసుకుంది. తెలుగులో ఈమె మొదటి సారి సిద్ధు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 2008లో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో తెలుగులో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లను సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఆమె తెలుగులో నటించిన కొన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అయితే ఈమెకు ఎక్కువ శాతం మె-యిన్ హీరోయిన్ పాత్రలు దక్కక పోవడంతో పాటు, స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్లు దక్కక పోవడంతో నిరాశే మిగిలింది.





## గోవా బీచ్‌లో నటాషా చిల్లింగ్

నటాషా స్టాంకోవిక్ పరిచయం అవసరం లేదు. ఇటీవల రెగ్యులర్ గా మీడియా హెడ్‌లైన్స్ లో నిలిచింది ఈ పేరు. ప్రముఖ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా నుంచి బ్రేకప్ అయిన క్రమంలో నటాషా పేరు మార్మోగింది. ఎదుగుతున్న కుమారుడు అగస్త్య పాండ్యతో కలిసి ఎక్కువ సమయం గడుపుతున్న నటాషా విహారయాత్రల నుంచి వరుస ఫోటోలను షేర్ చేస్తోంది.

తాజాగా గోవా బీచ్ లో స్వేచ్ఛగా ఆస్వాధిస్తున్న ఫోటోలను నటాషా స్టాంకోవిక్ షేర్ చేసింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో నటాషా తన స్నేహితులతో ఫుల్ గా చిల్ అవుతోంది. బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లో తలమునకలుగా ఉన్న నటాషా స్విమ్ సూట్ ట్రీట్ తోను రంజింపజేసింది. మరోవైపు కుమారుడు అగస్త్య తో కలిసి పూల్ లో ఈత కొడుతూ కనిపించింది. అగస్త్యకు ఈత కూడా నేర్పిస్తోంది నటాషా.

## గర్ల్ ఫ్రెండ్ అంటూ ఎవరూ లేరు

### శ్రీలీలతో అఫైర్‌పై ఆర్యన్ కార్తీక్



ప్రేమించుకోవడం విడిపోవడం, డేటింగ్ చేయడం, అన్ని కుదిరితే పెళ్ళి చేసుకోవడం సినీ ఇండస్ట్రీలో కామన్. ఇక, హీరో, హీరోయిన్‌లు కలిసి ఓ రెండు సార్లు బయట కనిపిం చారు అంటే చాలు.. పుకార్లు స్టార్ట్ అవుతాయి.. వాళ్లు ఏ పని మీద మీట్ అయ్యారు అనేది పక్కన పెడితే.. ఇష్టం వచ్చినట్లు ఊహించు కుంటారు. వీటిపై కొందరు రియాక్ట్ అవుతారు మరి కొందరు అస్సలు పట్టించుకోరు. కాగా, ప్రస్తుతం బాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా హీరో కార్తిక్, నటి శ్రీ లీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ షూటింగ్ సమయంలో కార్తిక్– శ్రీ లీల మధ్య మంచి పరిచయం ఏర్పడింది.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా కూడా స్పందించలేదు. తాజాగా ఓ హిందీ ఛానల్ తో ముచ్చటించి కార్తిక్ ' ఇండస్ట్రీలో నేను ఒక్కడినేనా.. ఇంకా చాలా మంది ఉన్నారు.. వారి గురించి ఎవరూ ఇలాంటివి రాయరు.. నా గురించి మాత్రమే అందరూ పిచ్చి వార్తలు రాస్తుంటారు అని మండిపడ్డారు. ఇక, ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు అని కార్తిక్ ఆర్యన్ అన్నాడు. బాగా వినండి అందరికీ చెబుతున్నా.. ఇండస్ట్రీలో నాకు సినీ బ్యాగ్రౌండ్ లేదు, సోదరులు, స్నేహితులు, గర్ల్ ఫ్రెండ్ ఎవరు లేరని తేల్చి చెప్పాడు. వీటిని నిరూపించుకోవాల్సిన అవసరం నాకు లేదు.. ఎందుకంటే ఇలాంటి అబద్ధపు పుకార్లు పుట్టించే వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అంటూ పరోక్షంగా శ్రీ లీలతో డేటింగ్ మ్యాటర్ కి ఫుల్‌స్టాప్ పెట్టాడు కార్తిక్ ఆర్యన్.

## అందుకే ఓపిక పట్టండి

### 'ది రాజాసాబ్' విడుదలపై మారుతి



ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ రిలీజ్ గురించి ఓ ఫ్యాన్.. సోషల్ మీడియా వేదికగా దర్శకుడిని స్పష్టత కోరాడు. "కావాల్సినంత సమయం తీసుకోండి. అవుట్‌పుట్‌పై మీరెప్పుడు సంతృప్తిగా ఉంటే అప్పుడు 'రాజాసాబ్'ను రిలీజ్ చేయండి. కానీ, నవంబరులో వస్తుందా? వచ్చే ఏడాదా? ఇంకెప్పుడైనా? అన్నది మీడియా ద్వారా అధికారిక సమాచారం ఇవ్వండి. అభిమానులు ఇబ్బంది పెట్టరు" అని పేర్కొన్నాడు. దీనిపై మారుతి స్పందిస్తూ.. "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ (నిర్మాణ సంస్థ) మీకు ఆ సమాచారం ఇస్తుంది. సీజీ వర్క్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నిర్మాతలు విడుదల తేదీ ప్రకటిస్తారు. ఈ ప్రాసెస్‌లో ఎన్నో అంశాలు ఇన్వాల్వ్ అయి ఉంటాయి. ఇది ఒక్కరు చేసే పని కాదు. అందుకే సమయం పడుతుంది. కాస్త ఓపిక పట్టండి. మీ అంచనాలు అందుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు" అని చెప్పారు.

"కొంచెం టాకీ పార్ట్, కొన్ని పాటల చిత్రీకరణ మిగిలి ఉంది. మన సినిమా కోసం పలు సీజీఐ స్టూడియోలు పని చేస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన కొన్ని స్టూడియో అవుట్‌పుట్ బాగుంది. ఇతర స్టూడియోల వర్క్ కూడా అలానే ఉంటుందని ఆశిస్తున్నా. సాంగ్స్ షూటింగ్స్ పూర్తికాగానే లిరికల్ వీడియోలు రిలీజ్ చేస్తాం.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463